## ప్రజల రెండేళ్ల నమ్మకం గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం

శభాష్ పురం మోహన్



**తుగ్గలి,ఆగస్టు,01:( ప్రభ మనం న్యూస్)** :మండల పరిధిలోని శభాష్ పురం గ్రామంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నాయకుల ముందుకు సాగుతున్నారు మండల పరిధిలోని శభాష్ పురం గ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియపరుస్తూ మోహన్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ప్రచారం పత్రమును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న మోహన్, ప్రజలందరికి అండగా ఉంటానని కూటమి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా వెల్లడించాడు. ఈ కార్యక్రమాలలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జిల్లా చైర్మన్ బత్తిన వెంకట్రాముడు,కొమ్ము వెంకటేష్,తిమ్మయ్య చౌదరి,ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాసులు,గంగసాని తిమ్మన్న,నాగరాజు,నల్లగుండ్ల రాముడు,పిట్టల రాముడు,మాల రవి, నల్లగుండ్ల రవి,జానకి రామిరెడ్డి,పక్కిరప్ప, గంగసాని తిమ్మన్న, నాగరాజు, మోహన్, నల్లగుండ్ల రాముడు,పిట్టల రాముడు,మాల రవి,తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్య పై ఎండోమేంట్ ట్రిబ్యునల్ విచారణ



**మంత్రాలయం ఆగస్టు 7,మనం న్యూస్ :** - నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో నెలకొన్న భూ సమస్య పై హైకోర్టు ఎండోమేంట్ ట్రిబ్యునల్ విచారణ చేపట్టారు. శుక్రవారం స్థానిక సంత మార్కెట్ సమీపంలో గల సర్వే 162/2 లో ఉన్న 4.70 ఎకరాలకు సంబంధించిన భూమి తమదంటే తమది అని హండే అనుమంతు శ్రీ మఠం యాజమాన్యం మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో హండే అనుమంతు హైకోర్టు ను ఆశ్రయించారు. ఇందులో భాగంగా హైకోర్టు వారి ఆదేశాల మేరకు ఎండోమెంటు ట్రిబ్యునల్ నాగమల్లేశ్వర రావు క్షేత్ర స్థాయిలో భౌగోళిక పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ అశోక్ గ్రామ సర్వేయర్ హేమచంద్ర ద్వారా సర్వే చేయించి హద్దులను తనిఖీ చేశారు. రిపోర్ట్ ను కోర్టుకు సమర్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు, హండే అనుమంతు హండే కృష్ణ కుమార్ శ్రీ మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి పాతర.. అధికారుల నిర్లక్ష్యం!

చెత్తకుప్పల మధ్య జీవనం.. మురుగులో నడక.. ప్రజారోగ్యంతో

చెలగాటమాడుతున్న అధికార యంత్రాంగం





**తుగ్గలి : ఆగస్టు. 7:( ప్రభ మనం న్యూస్):** మండల పరిధిలోని,శభాష్‌పురం గ్రామంలో పారిశుద్ధ్యం విషయంలో ప్రభుత్వం పూర్తిగా గాడి తప్పిందనే చెప్పోయాలి. గ్రామమంతా చెత్తకుప్పలు పేరుకుపోవడం, మురుగు కాలువలు పూడుకుపోవడం,రోడ్లపై మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. కనీస పారిశుద్ధ్య చర్యలు చేపట్టాల్సిన గ్రామ పంచాయతీ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులు,కాలనీలు, పాఠశాల పరిసరాలు, నివాస ప్రాంతాలు ఎక్కడ చూసినా చెత్తే దర్శనమిస్తోంది. రోజుల తరబడి చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి చేరి ప్రజలు మురుగులోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుద్ధ్య వైఫల్యంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉన్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించడం వల్ల వాసన వలన ఆందోళన కలిగిస్తోందని అంటున్నారు. సమస్యపై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.చెత్త తొలగింపు, కాలువల శుభ్రత, ఫాగింగ్, బ్లీచింగ్ వంటి చర్యలు చేపట్టకపోతే గ్రామం వ్యాధుల కేంద్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే గ్రామస్థాయి ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం డీఎస్సి అక్రమాలతో నిరుద్యోగులను దగా చేసింది

వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి /వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి




**మంత్రాలయం , ఆగస్టు 7,మనం న్యూస్ ;-** డీఎస్సీ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగులను దగా చేశారని వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి, మంత్రాలయం మండల విశ్వనాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన మంత్రాలయంలోని రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండో రోజు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి /వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి అన్న గారి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి సంఘీభావం తెలిపి దీక్ష లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటాలో గ్రౌండ్ చూడని అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళనలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు డీఎస్సీ అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు జనార్దన్ రెడ్డి వీకేసి రఘు, కురువ మల్లికార్జున వడ్డే నారాయణ మాజీ ఉపసర్పంచ్ హోటల్ పరమేష్,, వైస్ ఎంపీపీ పులుకుక్క రాఘవేంద్ర , ఎంపిటిసి మెడికల్ వెంకటేష్ శెట్టి , బజ్జప్ప , రొగప్ప , తదితరులు ఉన్నారు.

# టీడీపీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

చైర్మన్‌గా బోయ శంకర్,వైస్ చైర్మన్‌గా

జయరాముడు ప్రమాణ స్వీకారం

సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ











**పెద్దకడబూరు ఆగస్టు 07: ప్రభ మనం:** టీడీపీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు విడతల వారిగా న్యాయం చేస్తామని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు.తనను నమ్ముకున్న కార్యకర్తల కోసం రాజకీయాల్లో ఉన్నానని తెలిపారు.ఎన్నో సంవత్సరాల అనంతరం ఎన్నికలు నిర్వహించిన పెద్దకడబూరు కో - ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ నూతన పాలకవర్గం శుక్రవారం అధికారికంగా కొలువుదీరింది.గ్రామంలోని చంద్రమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. ఎన్నికల అధికారిణి విజయభారతి నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు. కంబళదిన్నె గ్రామానికి చెందిన బోయ శంకర్ సొసైటీ చైర్మన్‌గా, దొడ్డిమేకల గ్రామానికి చెందిన జయరాముడు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే కంబళదిన్నెకు చెందిన ప్రభాకర్, పెద్దకడబూరుకు చెందిన కే. రామలింగప్ప, ఎగ్జాయిల్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రభుత్వం కో - ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ముఖ్య అనుచరులు ఐదుగురు డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషంగా నిలిచింది. అనంతరం డైరెక్టర్ల ఏకాభిప్రాయంతో బోయ శంకర్‌ను చైర్మన్‌గా, జయరాముడును వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ, సొసైటీ చైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, టీడీపీ బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ బోయ శంకర్ మాట్లాడుతూ సొసైటీపై రైతులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన సేవలను పారదర్శకంగా అందించడంతో పాటు సొసైటీని అన్ని విధాలా అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తామని చెప్పారు. వైస్ చైర్మన్ జయరాముడు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, సొసైటీని రైతులకు మరింత ఉపయోగపడేలా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం సమిష్టిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

### నన్ను నమ్ముకున్న నా కార్యకర్తలును ఎన్నటికీ మరువం నరవ దంపతులు

కో - ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన

టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు దశలవారీగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీకి కార్యకర్తలే అండదండలని, క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీ జెండాను భుజాన మోసిన కార్యకర్తలను ఎప్పటికీ మరువబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీని వీడకుండా నిలిచిన కార్యకర్తల త్యాగం వల్లే నేడు ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తమను నమ్ముకున్న కార్యకర్తల కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నామని చెప్పారు. పెద్దకడబూరు రాజకీయాల్లో తమను బలహీనపరచాలని కుట్రలు చేసిన నాయకులు చివరికి ప్రజల ఆదరణ కోల్పోయారని వ్యాఖ్యానించారు. పెద్దకడబూరు సొసైటీ చైర్మన్ పదవిపై ఒక దళిత నాయకుడిని కూర్చోబెట్టిన ఘనత నరవ కుటుంబానిదేనని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం రైతు సంక్షేమాన్ని కేంద్రబిందువుగా తీసుకుని పారదర్శకంగా పనిచేసి సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కో - ఆపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ పాలక వర్గాన్ని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొత్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముక్కన్న,ఎంజీ నరసన్న,కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న,బూత్ యూనిట్ ఇన్ చార్జ్ తలారి అంజీ,సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్,చాకలి చిన్న నారాయణ,టీడీపీ నాయకులు కంబళదిన్నె నాగేంద్ర,భీమేష్,చిన్నతుంబళం వీరేష్ గౌడ్, హెచ్ మురవణి రామలింగ,జనార్దన్, హనుమాపురం రంగన్న,గంగులపాడు సోమన్న,దొడ్డిమేకల ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి,మేకడోణ హజరత్ అలి, మహబూబ్ పటేల్,డీలర్లు గుమ్మల ఆశన్న, ఆదాం,మల్లికార్జున,పెద్ద హనుమంతు, మంచోది రామన్న,జనసేన పార్టీ మండల అధ్యక్షులు బజారి,రైతులు,అధిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీపై దుష్ప్రచారం మానాలి

దమ్ముంటే ఆధారాలు చూపాలి...!

గొడ్డలిపార్టి నేత జగన్‌కు,టీడీపీ నేత బొగ్గుల

తిక్కన్న కార్తికేయ సవాల్

**పెద్దకడుబూరు, ఆగస్టు,07,ప్రభ మనం:** మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్, ఎన్.ఆర్.ఆర్. రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి,ఎన్.ఆర్.కే.ఆర్.ఆదేశాల మేరకు మండల కేంద్రం పెద్దకడబూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ మండల నాయకులు బొగ్గుల తిక్కన్న కార్తికేయ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నియామకాలను అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించి సుమారు 16,900 మందికి పైగా ఉపాధ్యాయులకు ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని గొడ్డలి పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బహిరంగంగా సవాల్ విసిరినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించకపోవడం వారి ఆరోపణలకు ఆధారాలు లేవనే విషయాన్ని రుజువు లేవని ఆయన వెల్లడించారు. జగన్‌మోహన్‌రెడ్డికి నిజంగా ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని, అసత్య ప్రచారాలతో నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించవద్దని ఆయన సూచించారు. డీఎస్సీ నియామకాల అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదని, ఉద్యోగాలు సాధించిన వేలాది మంది నిరుద్యోగయువత,మనోభావాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలనే డిమాండ్‌కు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేశారు. విద్యారంగంలో సంస్కరణలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా 'తల్లికి వందనం' డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్స్ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమన్నారు. డీఎస్సీ అంశంపై వైఎస్సార్సీపీ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ డ్రామాలేనని విమర్శించారు. ఇప్పటికే ప్రజలు వైఎస్సార్సీకి తగిన తీర్పు ఇచ్చారని, రానున్న రోజుల్లో కూడా



ఉద్యోగులు నిరుద్యోగులు రాష్ట్ర ప్రజలు అందరూ కలిసి గొడ్డలి పార్టీని ఆంధ్రప్రదేశ్ నుంచి తరిమివేస్తారన్నారు

# గొడ్డలి పార్టీ రాజకీయ లబ్ధికై నిరుద్యోగ యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి

డీఎస్సీ పై విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు

బహిరంగ సవాల్ కు జగన్ చర్చకు రావాలి

మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం, ఆగస్టు 7,మనం న్యూస్ ;** డీఎస్సీ పై గొడ్డలి పార్టీ చేస్తున్న ధర్నా డ్రామాలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతూ తాజా పరిణామాల నేపథ్యంలో గొడ్డలి పార్టీ నేతలు డీఎస్సీ నియామకాలపై ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందన్నారు. డీఎస్సీ పోస్టులు భర్తీ చేసింది టీడీపీ ప్రభుత్వమే.. వైసీపీ గొడ్డలి పార్టీ ధర్నాలు చేయటం డ్రామాలేనని ఆయన ఎద్దేవా చేశారు. హైకోర్టులో డీఎస్సీ పై జగన్ కేసులు వేయించి, హైకోర్టు మొట్టికాయలు వేసిన గొడ్డలి పార్టీ కు ఇంకా బుద్ధి రావడం లేదని ఆయన మండిపడ్డారు అధికారంలో ఉన్న ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి



పైగా అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారని ఆయన అన్నారు."అధికారంలో ఉన్నప్పుడు డీఎస్సీపై నిరుద్యోగులకు సమాధానం చెప్పని గొడ్డలి పార్టీ. ఇప్పుడు ఉద్యోగాలు భర్తీ చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదం. నిజంగా అక్రమాలు జరిగాయని ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. రాజకీయ లబ్ధి కోసం నిరుద్యోగ యువతను రెచ్చగొట్టడం మానుకోవాలి" అని ఆయన అన్నారు. డీఎస్సీపై ఆరోపణలు చేస్తున్న గొడ్డలి పార్టీ నేతలు బహిరంగ చర్చకు రావాలని లోకేష్ సవాల్ కు సమాధానం చెప్పాలన్నారు.

